# చరిత్రను తిరగరాద్దాం

- హరిప్రియను 15 నుంచి 20 వేల మెజారిటీతో గెలిపిస్తాం..
- మున్సిపల్ మాజీ చైర్మన్,వైస్ చైర్మన్ మడత దంపతులు



**ఇల్లందు,శనివారం11(కెరటం ప్రతినిధి)**

ప్రతి ఎన్నికల్లో ప్రభుత్వం ఒక పార్టీ ఏర్పాటు చేస్తే ఇల్లందు నియోజకవర్గంలో మాత్రం మరో పార్టీ గెలుస్తుందని,ఈ దఫా ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే బీఆర్ఎస్ పార్టీని గెలిపించి చరిత్రను తిరగరాద్దామని మున్సిపల్ మాజీ చైర్మన్,వైస్ చైర్మన్ మడత దంపతులు మడత వెంకట్ గౌడ్,రమా అన్నారు. శనివారం వారి ఆధ్వర్యంలో స్థానిక ఏక్తా హౌస్ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసారు.పట్టణ పరిధిలోని అన్ని వార్డుల నుంచి భారీగా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు.ఈ సందర్భంగా దంపతులిద్దరు మాట్లాడుతూ..ప్రభుత్వం వచ్చే పార్టీని ఇల్లందులో గెలిపించుకుందామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్స్ హామీతో బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు,గత కొన్నేళ్లుగా పార్టీకి దూరంగా ఉన్న తాము తిరిగి స్పష్టమైన హామీతో బీఆర్ఎస్ లో చేరడం జరుగుతుందని తెలిపారు.గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో పార్టీతో విభేదించి రెబల్ గా పోటీ చేసిన తాము అనివార్య కారణాల మూలాన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నామన్నారు.రాజకీయాలకు దూరంగా ఉన్న ఇల్లందు ప్రజలపై ఉన్న అభిమానంతో తాము అనేక సందర్భాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చామని పేర్కొన్నారు.తాము రాజకీయాలు క్రియా శీలంగా లేకపోయినప్పటికీ ఇల్లందు ప్రజల ఆధార, అభిమానాలు నేటి వరకు కొనసాగుతూ వచ్చాయన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఉన్న రాజకీయ పరిణామాలు దృష్ట్యా ఇల్లందు అభివృద్ధి కాంక్షిస్తూ అధికారంలోకి వచ్చే వారికి సహకరించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రులు కేటీఆర్,హరీష్ రావుల స్పష్టమైన హామీలతో బీఆర్ఎస్ లో చేరాలనుకుంటున్నట్లు తెలిపారు. త్వరలో మూసి వేయబడే జెకె 5 ఓసి ప్రాంతాల్లోని 150 ఎకరాల విస్తీర్ణంలో ఇల్లందులో సొంత ఇల్లు,స్థలాలు లేని పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని హామీ తీసుకున్నట్లు తెలిపారు.ప్రజాబిష్ట మేరకే తాము బీఆర్ఎస్ లో చేరేందుకు సిద్ధమైనట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ గెలుపు కొరకు నిరం తరం కృషి చేస్తామని తెలిపారు.ఇల్లందులో హరిప్రి య నాయక్ గెలుపును ఆపడం ఎవరి తరం కాదని ధీమా వ్యక్తం చేశారు.15 నుంచి 20 వేల మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.గతంలో నాయ కులను నియంత్రించి అభివృద్ధి చేయగలిగా మని ఇల్లందు లో ప్రభుత్వం వచ్చే అభ్యర్థిని గెలిపించి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావుల హామీతో ఇల్లందు నియోజక వర్గంలో పట్టణ అభివృద్ధికి,మరో రెండు వందల కోట్ల నిధులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మాజీ కౌన్సిలర్లు, అభిమానులు పాల్గొన్నారు.



# బీఎస్పీలో చేరికలు

- కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన బీఎస్పీ జిల్లా నాయకులు,
- నామినేషన్ ర్యాలీని విజయవంతం చేసిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు
- ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాదావత్ ప్రతాప్



**ఇల్లందు, నవంబర్11(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి జిల్లా ఇల్లందు పట్టణం వాసులు ఓం నాద్ లోద్, షేక్ యాకూబ్ పాషా, సాయి పసి, సంతోషి లోద్, భాను జ్యోతి, ఈసాల పద్మ ఇల్లందు పార్టీ కార్యాలయంలో ఇల్లందు పట్టణ నాయకులు కాళీ చరణ్ సందీప్, షేక్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న పోరాటాన్ని గమనించి స్వచ్ఛందంగా పార్టీలో చేరారు. మా పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే మా బ్రతుకులు మారాలంటే బీఎస్పీ పార్టీ మాత్రమే మార్గమని, మాయావతి అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంతో పోరాటం చేస్తున్నారని నిజాయితీ గల మనిషి, బాగా చదువుకున్న మరియు మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి, ఎప్పుడు పేదల కోసం పరితపించే, ప్రజల పక్షాన పోరాడే వ్యక్తిత్వం గలవాడని ఆర్ఎస్పీ బాటలో నడుస్తామన్నారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ నాయకులు జాయిన్ అవ్వడం చాలా సంతోషం అన్నారు. కచ్చితంగా బీఎస్పీ ప్రజల కోసం ప్రజల తరఫున కొట్లాడుతుందన్నారు. మన పిల్లల జీవితాలు మారాలంటే బీఎస్పీ ఒకటే మార్గం అన్నారు. అదేవిధంగా నిన్న జరిగిన నామినేషన్ ర్యాలీని విజయవంతం చేసిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ బండి రమణి, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు తచ్చొడి సత్యనారాయణ మండల నాయకులు శ్రీరాములు, శేఖర్, లోకేష్, రాకేష్, కిరణ్, విక్రమ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వారి పుస్తక ఆవిష్కరణ

**కొత్తగూడెం, నవంబర్11(కెరటం ప్రతినిధి)**



యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వారు చేసే వివిధ రకాల సేవలకు సంబంధించిన ఫోటోలు, వివిధ కార్యక్రమాల గురించి, ఇండియాలో ఉన్న అన్ని రాష్ట్రాలలో అవసరం ఉన్న వారికి బ్లడ్ ఏర్పాటు చేసే వాలంటీర్స్, వివిధ స్వచ్ఛంద సంస్థల ఫోన్ నెంబర్ లతో కూడిన మ్యాగజైన్ ను తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం పట్ల చిత్త శుద్ధితో, స్వార్థ రహితంగా పనిచేసే వారు కనిపించే దేవుళ్ళని, సొసైటీ కోసం మరింత బాధ్యతగా పని చేయుటకు యువత ముందుకు రావాలని, అలాంటి వారికి తప్పకుండా సపోర్ట్ ఇస్తానని అన్నారు. అలాగే, యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వారు తయారు చేసిన ఈ మ్యాగజైన్ చాలా ఉపయోగకరమైనదని, ఇలా అన్ని రాష్ట్రాల వాలంటీర్స్ కాంటాక్ట్ నెంబర్ లు సేకరించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. ఎవరికి అవసరం ఉన్న దీని ద్వారా ఆ ఏరియాకు సంబంధించిన వాలంటీర్స్ ను సంప్రదించి బ్లడ్ ను ఏర్పాటు చేయవచ్చని, ఇంత చక్కటి మ్యాగజైన్ తయారు చేసిన ఫౌండేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జేబి. బాలు ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సభ్యులు శ్రీరామ్ కుమార్, అయ్యప్ప ప్రసాద్ పాల్గొన్నారు.



## లక్కినేనిని గెలిపిద్దాం..

### బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్

**కొత్తగూడెం, నవంబర్11(కెరటం ప్రతినిధి)**

బిజెపి-జనసేన ఉమ్మడిగా బలపరిచిన కొత్తగూడెం అభ్యర్థి లక్కినేని సురేందర్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని, అందుకు సమిష్టిగా కలిసి పనిచేద్దామని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ పిలుపునిచ్చారు. బిజెపి-జనసేన ఉమ్మడిగా బలపరిచిన అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ.. ఉమ్మడి సమన్వయ కార్యచరణ, ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం శనివారం విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ మాట్లాడుతూ.. బిజెపి-జనసేన పొత్తులో భాగంగా కొత్తగూడెం బరిలో జనసేన పార్టీ నుంచి అభ్యర్థి లక్కినేని సురేందర్ రావు పోటీలో ఉన్నారని, ఆయన గెలుపునకు అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఇంచార్జ్ వేముల కార్తిక్, కేంద్ర పర్యవేక్షకులు గోకుల రవీందర్, కొత్తగూడెం జనసేన ముఖ్య నాయకులు. బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

